క్లుప్తంగా

దివ్యాంగుల బంధు ప్రకటించాలి



పట్టణంలో సమావేశమైన దివ్యాంగులు

రామగుండం: రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల బంధు ప్రకటించి అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆ సంఘం ప్రతినిధి గంగాప్రసాద్ కోరారు. ఈ మేరకు ఆదివారం పట్టణంలోని ఎ పవర్‌హౌజ్ వద్ద పలువురు దివ్యాంగులు సమావేశం నిర్వహించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఉపాధి కరువై కుటుంబపోషణ భారమవుతున్న తరుణంలో దివ్యాంగుల పరిస్థితి మరింత దారుణంగా ఉందని వాపోయారు. పెరుగుతున్న కూరగాయలు, నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా దివ్యాంగుల బంధు ప్రకటించి రూ.పది లక్షలు అందజేయాలని కోరారు. షేక్ మసూద్, ఫారూఖ్, వాజిద్, ఎం.నరేశ్, గౌస్, సంపత్, గౌసొద్దీన్, రాజేందర్, హకీం, తిరుపతి, రాములు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత



నగదు అందజేస్తున్న ప్రతినిధులు

రామగుండం: పట్టణంలోని సీనియర్ ఫొటో గ్రాఫర్ అనారోగ్యంతో ఉన్న సుందిళ్ల రాకేశ్‌కు ఆదివారం రామగుండం ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ తరఫున రూ.15,500 అందజేశారు. అసోసియేషన్ ప్రతినిధులు గుమ్ముల నవీన్‌కుమార్, మెండె శివశంకర్, బండారి ప్రవీణ్, కావలి నరేశ్, మహేశ్, బుర్ర వినయ్‌సాగర్ ఉన్నారు.

మిత్రుడికి చేయూత



నగదు అందజేస్తున్న తోటి మిత్రులు

కమాన్‌పూర్: పాలకుర్తి మండలం రాణాపూర్ గ్రామానికి చెందిన ఇటుకల నరేశ్ కొన్ని నెలల నుంచి కంటిచూపుతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న కమాన్‌పూర్ జెడ్పీ పాఠశాలలో 1990–91లో నరేశ్‌తో పాటు పదో తరగతి చదివిన మిత్రులు మిత్ర ఫౌండేషన్ ద్వారా జమచేసిన రూ.15వేలు ఆదివారం అతడికి అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు బొజ్జ శ్రీనివాస్, తోటి మిత్రులు దాసరి శంకర్, పిన్‌రెడ్డి కిషన్‌రెడ్డి, ఉప్పు శ్రీనివాస్, మల్లెపల్లి స్వామి, బూడిత శ్రీనివాస్, చంద్రశేఖర్ ఉన్నారు.

రేణుక ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన



పూజలో నల్ల మనోహర్‌రెడ్డి

సుల్తానాబాద్‌రూరల్: సుల్తానాబాద్ మండలం మంచిరామి గ్రామంలో రేణుక ఎల్లమ్మ నూతన ఆలయ నిర్మాణం కోసం ఆదివారం గౌడ సంఘం ఆధ్వర్యంలో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు నల్ల మనోహర్‌రెడ్డి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. గౌడ సంఘం నాయకులు ఉన్నారు.

రహదారుల అభివృద్ధికి రూ.11కోట్లు మంజూరు



క్షీరాభిషేకం చేస్తున్న ప్రజాప్రతినిధులు

కాల్వశ్రీరాంపూర్: రహదారుల అభివృద్ధికి రాష్ట్ర సర్కార్ ప్రాధాన్యం ఇస్తోందని ఎంపీపీ నూనేటి సంపత్‌యాదవ్, జెడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి అన్నారు. కాల్వశ్రీరాంపూర్‌లో ఆదివారం ఆయన మాట్లాడుతూ మండలంలోని మీర్జంపేట నుంచి ఓదెల మల్లికార్జున దేవస్థానం వరకు రోడ్డు నిర్మాణానికి రూ.11కోట్లు ప్రభుత్వం మంజూరు చేసినట్లు వారు పేర్కొన్నారు. అనంతరం సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. మండలంలోని మీర్జంపేట గ్రామ పంచాయతీ పరిధిలోని పోచంపల్లి నుంచి మల్యాల, ఆరెపల్లె, రాయపేట మీదుగా ఓదెల దేవస్థానానికి వెళ్లే భక్తులకు ఈ రోడ్డు ఉపయోగపడుతుందన్నారు. ఆయా గ్రామాల సర్పంచులు నాగార్జునరావు, దేవేందర్‌రావు, బండ రవీందర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.



ప్రమాదకరంగా వంతెన

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి-సోమనపల్లి గ్రామాల మధ్య ప్రధాన రహదారిలో ఉన్న వంతెన కుంగిపోయి ప్రమాదకరంగా మారింది. ఈ రహదారి మీదుగా ధర్మారం, వెల్గటూర్, ధర్మపురి, పాలకుర్తి, ఎండపల్లి మండలాల ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. వీటితో పాటు హైదరాబాద్‌కు నీటి సరఫరా చేసే భారీ పంపుహౌజ్ ఉండడంతో దానికి సంబంధించిన వాహనాలు సైతం రాకపోకలు సాగిస్తుంటాయి. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో వంతెనపై నుంచి వరద నీటి ప్రవాహం ఉండడంతో వంతెన శిథిలావస్థకు చేరి మధ్యలో కుంగిపోయింది. దీన్ని గుర్తించిన స్థానికులు ప్రమాద సూచిక ఏర్పాటు చేశారు. అధికారులు స్పందించి సత్వరమే రహదారి వంతెన పునరుద్ధరించాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



తుప్పు పడుతున్నాయి

సుల్తానాబాద్‌రూరల్: వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలు ఏళ్ల తరబడి సుల్తానాబాద్ పోలీసుస్టేషన్‌లోనే ఉండడంతో అవి కాస్తా తుప్పు పట్టిపోతున్నాయి. ఇందులో ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కారులు ఉన్నాయి. వీటిని బహిరంగ వేలం వేస్తే ప్రభుత్వానికి దాయం వచ్చేదని స్థానికులు చర్చించుకుంటున్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యం



క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

జూలపల్లి: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి అన్నారు. మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రమైన పెద్దపల్లికి డబుల్‌రోడ్డు, జూలపల్లి నుంచి తేలుకుంటకు, కాచాపూర్ నుంచి వయా తుర్కల మద్దికుంట, పెద్దపల్లికి, పెద్దాపూర్ నుంచి కుర్మపల్లె రోడ్డు, కాచాపూర్ కటికెనపల్లి రోడ్ల నిర్మాణాలకు ప్రభుత్వం రూ.50కోట్ల నిధులు కేటాయించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు జూలపల్లిలో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రమేశ్, ఎంపీటీసీ శ్రీనివాస్, రాంగోపాల్‌రెడ్డి, గొడిసెల రవి, పల్లె గంగయ్య, షాబుద్దీన్, లాల్‌మహ్మద్, మద్దెల నరేశ్, పిల్లి భూమయ్య, బాలకృష్ణ, వెంకటేశ్ ఉన్నారు.

‘ఆటో యూనియన్ సభ్యులకు అండగా ఉంటా’



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చందర్

గోదావరిఖని: ఆటో యూనియన్ సభ్యులకు అండగా ఉంటానని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో స్థానిక బస్టాండ్‌లోని విఘ్నరాజా ఆటో యూనియన్ నాయకులు పార్టీలో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అభివృద్ధికి నోచుకోలేదని, 60ఏళ్ల పరిపాలనలో కాంగ్రెస్ ఈ ప్రాంతాన్ని అరిగోస పెట్టిందని ఆరోపించారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో అగ్రగామిగా ముందుకు సాగుతోందన్నారు. బస్టాండ్ వద్ద ఆటో నిలిపేందుకు త్వరలో ప్లాట్‌ఫాం నిర్మాణం చేపడుతామన్నారు. మేయర్ డాక్టర్ బంగి అనిల్‌కుమార్, నాయకులు జాహిద్‌పాషా, సాగంటి శంకర్, బాల రాజ్‌కుమార్ ఉన్నారు.

రాజీవ్‌గాంధీ సేవలు మరువలేనివి



పెద్దపల్లిరూరల్: జెండా కూడలిలో నివాళి



గోదావరిఖని: నివాళి అర్పిస్తున్న నాయకులు



నివాళి అర్పిస్తున్న నాయకులు

పెద్దపల్లిరూరల్: భారత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేనివని టీపీసీసీ కార్యదర్శి బి. రమేశ్‌గౌడ్ అన్నారు. పట్టణంలోని జెండా కూడలిలో ఆదివారం రాజీవ్‌గాంధీ జయంతి పార్టీ పట్టణ అధ్యక్షుడు సురేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కౌన్సిలర్లు తూముల సుభాష్‌రావు, బూతగడ్డ సంపత్, నాయకులు శ్రీనివాస్, అవినాష్, సుధాకర్‌రెడ్డి, బండ శ్రీనివాస్, జగదీశ్, నాంసాని శ్రీనివాస్, ఖాజా, హకీం, విజేందర్‌రెడ్డి, నదీం ఉన్నారు.

గోదావరిఖని: జీఎం ఆఫీస్ సమీపంలోని రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. నాయకులు మాదరబోయిన రవికుమార్, గాదం విజయానంద్, కౌటం సతీశ్, కాల్వ లింగస్వామి, తాళ్లపెల్లి యుగేందర్, గట్ల రమేశ్, బొమ్మక రాజేశ్, సుతారి లక్ష్మణ్‌బాబు, తిప్పారపు శ్రీనివాస్, నాయిని ఓదెలు పాల్గొన్నారు.

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆదివారం మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ జయంతి నిర్వహించారు. స్థానిక తెలంగాణ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేక్ కట్ చేశారు. మాజీ కార్పొరేటర్, కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ మారెల్లి రాజిరెడ్డి, కాలనీ పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేశ్, చాట్ల సదానందం, తిరుపతి, రాజు, సమ్మయ్య నాయక్, మేరుగు రాజేశం, రాములు, తిరుపతిరెడ్డి, శంకర్, అవినాష్, శంషోద్దీన్, అంజయ్య, చేరాలు పాల్గొన్నారు.

మంథని: మంథనిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ రాజీవ్‌గాంధీ చిత్రపటానికి నివాళి అర్పించారు. మున్సిపల్ కౌన్సిలర్ పెంద్రు రమాదేవి, సింగిల్‌విండో డైరెక్టర్ రావికంటి సతీశ్, నాయకులు ఒడ్నాల శ్రీనివాస్, మంథని సత్యం, ఎరుకల ప్రవీణ్, కుడుదుల వెంకన్న, రామ్ రాజశేఖర్, మంథని రాకేశ్, దొరగార్ల శ్రీనివాస్, మాచిడి రవితేజ ఉన్నారు.

హాస్టల్ విద్యార్థులకు పండ్లు పంపిణీ

రామగుండం: దివంగత ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతిని పురస్కరించుకొని ఆదివారం పట్టణంలోని బీసీ బాలికల వసతి గృహంలో విద్యార్థులకు కాంగ్రెస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు ఈదునూరి హరిప్రసాద్, సింగం కిరణ్‌కుమార్‌గౌడ్, మహ్మద్ ఉస్మాన్ షరీఫ్, అప్పాసి శ్రీనివాస్, ఇబ్రహీం, సిరిశెట్టి సతీశ్‌గౌడ్, యాసిన్, సూర తార, రజిత, అంజి ఉన్నారు.

ముత్తారం: మండలంలోని కేశనపల్లి, ముత్తారంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆదివారం రాజీవ్‌గాంధీ జయంతి నిర్వహించారు. కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, ముత్తారం సర్పంచ్ తూటి రజిత, నాయకులు బాలసాని మొగిళి, మల్యాల రాజయ్య, కోల విజయ్, గాదం శ్రీను, నిమ్మతి ఆశాలు, మద్దెల రాజయ్య, బియ్యని శివకుమార్ పాల్గొన్నారు.

ఉత్తర భారతదేశ యాత్రకు కోలాట బృందం



వారణాసికి బయలుదేరిన కోలాట బృందం

రామగుండం: రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి చెందిన శ్రీనివాస కోలాట భక్త బృందం యాభై మంది ఆదివారం ఉత్తర భారతదేశ యాత్రకు వారణాసి రైలులో బయలుదేరారు. పది రోజుల పాటు కొనసాగే యాత్రలో కాశీ విశ్వనాథ్ ఆలయం, నైమిశారణ్యం, గయా దివ్యక్షేత్రం, అయోధ్య, ప్రయాగ్‌రాజ్‌తో పాటు పలు అమ్మవారి శక్తి పీఠాలను సందర్శించనున్నట్లు బృందం మాస్టర్ మేడి తిరుపతి తెలిపారు.

సంక్షిప్త వార్తలు

✦వాహనాల తనిఖీ

ఓదెల: పొత్కపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఇందుర్తి, గుంపుల, గూడెం గ్రామాల్లో ఎస్సై నూతి శ్రీధర్ ఆధ్వర్యంలో ఆదివారం వాహనాలను తనిఖీ చేశారు. జమ్మికుంట నుంచి ఆయా గ్రామాల మీదుగా సుల్తానాబాద్, కాల్వశ్రీరాంపూర్ వైపు వెళ్లే వాహనాలను తనిఖీ చేసి ధృవపత్రాలు లేని వాటికి జరిమానా విధించారు.

✦పేదలకు అన్నదానం

సుల్తానాబాద్: మండల కేంద్రంలోని వేణుగోపాల స్వామి ఆలయం వద్ద గర్రెపల్లికి చెందిన యువతరం యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పేదలకు అన్నదానం ఆదివారం చేశారు. యువతరం యూత్ ఏర్పడి పదేళ్లు పూర్తయిన సందర్భంగా అన్నదానం ఏర్పాటు చేసినట్లు సభ్యులు తెలిపారు.

✦పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం

గోదావరిఖని: ఐక్య పోరాటాలతోనే కార్మికుల సమస్యలు పరిష్కారమవుతాయని ఐఎఫ్‌టీయూ నాయకులు పేర్కొన్నారు. స్థానిక తెలుగునగర్‌లోని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలతో ఆదివారం ఆర్జీ-1 డివిజన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 190/240 మస్టర్లు నిండిన బదిలీ వర్కర్లను పర్మినెంట్ చేయాలన్నారు. జీడీకే-2ఎ బ్రిడ్జి వద్ద రోడ్డును బాగు చేయించాలని కో రారు. నాయకులు విశ్వనాథ్, ప్రసాద్, రామకృష్ణ, మల్లేశ్, మురళి, అశోక్, సంపత్, బాణయ్య పాల్గొన్నారు.

✦గొర్రెల యూనిట్లు మంజూరు

రామగిరి: మండలంలోని రత్నాపూర్‌కు చెందిన ఆరుగురికి గొర్రెల యూనిట్లు మంజూరైనట్లు సర్పంచ్ పల్లె ప్రతిమ తెలిపారు. రెండో విడత గొర్రెల పంపిణీలో భాగంగా గ్రామంలో 72మంది లబ్ధిదారులు ఎంపిక కాగా మొదట 42మంది లబ్ధిదారులు డీడీలు చెల్లించారు. అందులో భాగంగా గతంలో 36 మందికి యూనిట్లు మంజూరు చేశారు. మిగిలిన ఆరుగురికి గొర్రెల యూనిట్లను పంపిణీ చేయనున్నట్లు సర్పంచ్ పేర్కొన్నారు.

✦ప్రత్యేక పూజలు

సుల్తానాబాద్: మండల కేంద్రంలోని శివాలయంలో శ్రావణమాసం ఆదివారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి పెద్ది సంతోష్-సమత దంపతులు రుద్రాభిషేకం, ఒక లక్ష వస్త్రం స్వామివారికి సమర్పించినారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అల్లంకి సత్యనారాయణ, రాజశేఖర్, అల్లెంకి అశోక్, మనోహర్ పాల్గొన్నారు.

మూడురోజులు తాగునీటి సరఫరాకు అంతరాయం



పగిలిన తాగునీటి పైప్‌లైన్

కోల్‌సిటీ: రామగుండం పాత మున్సిపల్ ఆఫీస్ ప్రాంతంలోని వాటర్ ట్యాంక్ పరిధిలో మూడు రోజుల పాటు తాగునీటికి అంతరాయం ఏర్పడనుందని మున్సిపల్ కమిషనర్ సీహెచ్.నాగేశ్వర్ తెలిపారు. వాటర్ పంపింగ్ మెయిన్ పైప్‌లైన్ పగిలిపోవడంతో, వాటికి మరమ్మతు చేపడుతున్నారని, దీంతో ఈ ట్యాంక్ పరిధిలో మూడు రోజులు నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడనుందని పేర్కొన్నారు. బుధవారం నుంచి సరఫరా కొనసాగుతుందని కమిషనర్ చెప్పారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆలయంలో పూర్వ విద్యార్థులు

జూలపల్లి: మండలంలోని పెద్దాపూర్ శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి సన్నిధిలో పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. బొప్పదండి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1991–92లో పదో తరగతి చదివిన మిత్రులు ఆదివారం ఆలయంలో కలుసుకుని ఉల్లాసంగా గడిపారు. అనంతరం పెద్దాపూర్‌కు చెందిన మిత్రుడు బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు కంకణాల జ్యోతిబసును సన్మానించారు.

బీసీ సెల్ మండల అధ్యక్షుడిగా పోచాలు



సుల్తానాబాద్‌రూరల్: కాంగ్రెస్ బీసీ సెల్ సుల్తానాబాద్ మండల అధ్యక్షుడిగా మియ్యాపూర్ గ్రామానికి చెందిన మేకల పోచాలును ఎన్నుకున్నట్లు ఆదివారం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీకాంత్‌గౌడ్ సూచన మేరకు జిల్లా అధ్యక్షుడు మహేశ్ ఉత్తర్వులు జారీ చేశారు. పోచాలు మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు, చిలుక సతీశ్, ప్రకాశ్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు.

బీజేపీ అసెంబ్లీ కన్వీనర్‌గా తొట్ల రాజు



నియామక పత్రం అందుకుంటున్న రాజు

రామగిరి: బీజేపీ మంథని అసెంబ్లీ నియోజకవర్గ ఐటీ సెల్, సోషల్ మీడియా కన్వీనర్‌గా మండలంలోని కల్వచర్లకు చెందిన తొట్ల రాజుయాదవ్ నియామకమయ్యారు. నియామకపత్రాన్ని జిల్లా అధ్యక్షుడు రావుల రాజేందర్, బీజేపీ మంథని ఇన్‌చార్జి సుశాంత్ అందజేశారు. సీనియర్ నాయకులు ముల్కూరి శ్రీనివాస్, బీమారపు సంపత్ ఉన్నారు.

ముళ్లపొదల తొలగింపు



ముళ్లపొదలు తొలగిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

గోదావరిఖని: గోదావరిఖని ట్రాఫిక్ సీఐ టి.ప్రవీణ్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులు ఆదివారం ముళ్లపొదలను తొలగించారు. స్థానిక గంగానగర్ మిలీనియం క్వార్టర్ల నుంచి జీఎం కార్యాలయం వరకు వెళ్లే సర్వీస్‌రోడ్‌లో వాహనదారులకు ఇబ్బందిగా మారిన ముళ్ల పొదలను తొలగించారు. వాహనదారులు క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకునేందుకు ట్రాఫిక్ పోలీసులు విధులు నిర్వహిస్తున్నారని, దీనిలో భాగంగానే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. ట్రాఫిక్ పోలీసులను ట్రాఫిక్ ఏసీపీ నరసింహులు, ప్రజలు అభినందించారు.

రాబోయే ఎన్నికల్లో యాదవులు సత్తాచాటాలి



రాజేందర్‌ను సన్మానిస్తున్న జెడ్పీటీసీ రాములు

ఓదెల: రాబోయే ఎన్నికల్లో యాదవులు సత్తా చాటాలని యాదవసంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సందనవేణి రాజేందర్ పిలుపునిచ్చారు. ఓదెలలోని ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం యాదవసంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయనున్న ఓదెల జెడ్పీటీసీ గంట రాములుయాదవ్ గెలుపు కోసం కులబాంధవులు కృషి చేయాలని కోరారు. 23న పెద్దపల్లిలో జరిగే అఖిలభారతీయ యాదవ మహాసభను విజయవంతం చేయాలన్నారు. జెడ్పీటీసీ మాట్లాడుతూ పార్టీలు శాశ్వతం కాదని కుల బాంధవులు ఐకమత్యంతో ఉండాలన్నారు. రాబోయే ఎన్నికల్లో పెద్దపల్లిలో యాదవులంతా కలిసి జెండా ఎగురవేయాలన్నారు. అనంతరం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన రాజేందర్‌ను సన్మానించారు. మండల రైతు సమన్వయ, యాదవసంఘం అధ్యక్షుడు కావటి రాజు, యాదవ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతియాదవ్, ఉపాధ్యక్షుడు దారబోయిన నర్సింగ్‌యాదవ్, రైతుసమన్వయ డైరెక్టర్ బండారి ఐలయ్యయాదవ్, సర్పంచ్ తొల్సూరి కొమురయ్యయాదవ్, ఉపసర్పంచులు గ్యారవేని నాగరాజు, వంగ శ్రీనివాస్, వేల్పుల అయిలయ్య తదితరులు పాల్గొన్నారు.

బీసీబంధు పథకంపై బీఆర్‌ఎస్ నేతల అసమ్మతి



మాట్లాడుతున్న శ్రీగిరి శ్రీనివాస్

సుల్తానాబాద్: బీసీబంధు పథకంలో తమ పేర్లు అడిగి ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేశారని సింగల్‌విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ అన్నారు. సుల్తానాబాద్ మండలం నీరుకుల్లలో ఆదివారం మున్సిపల్ 5గురు కౌన్సిలర్లతోపాటు నలుగురు సింగిల్ విండో డైరెక్టర్లతో బీఆర్‌ఎస్ ప్రత్యేక (స్థానిక నాయకత్వంపై అసమ్మతి సమావేశం) సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల నిర్మూలన కోసం బీసీబంధు ప్రవేశ పెట్టిందని, అర్హులకు న్యాయం చేయాలని స్థానికంగా కొందరు నాయకులు తమ పబ్బం గడుపుకోవడానికి ఎమ్మెల్యేను తప్పుదారి పట్టిస్తున్నారని, పార్టీకి ఎమ్మెల్యేకు వ్యతిరేకం కాదని, కొందరు చీడ పురుగులు కావాలనే పార్టీకి దూరం చేసేందుకు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. కౌన్సిలర్లు గుర్రాల శ్రీనివాస్, కూకట్ల గోపి, రేవల్లి తిరుపతి, అరుణ- బాపురావు గొట్టం లక్ష్మి, సింగిల్‌విండో డైరెక్టర్లు సురేందర్, గోపయ్య, రాజన్న, రాజయ్య తదితరులు ఉన్నారు.

ఉత్తర నక్షత్ర పడిపూజ



ఆలయంలో ప్రత్యేక పూజలు

యైటింక్లయిన్‌కాలనీ: శ్రావణ మాసంలో వచ్చిన ఉత్తర నక్షత్ర పర్వదినాన్ని పురస్కరించుకొని యైటింక్లయిన్‌కాలనీలోని శ్రీఅయ్యప్పస్వామి ఆలయంలో శనివారం రాత్రి పడిపూజ ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఉదయం శ్రీఅయ్యప్ప స్వామి మూలవిరాట్‌కు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. రాత్రి ఆలయ ప్రధాన గురుస్వామి శ్రీఅద్దెంకి సారంగచారి ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి వారి పదునెట్టాంబడి మెట్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


శతాబ్ది ఉత్సవ సభను విజయవంతం చేయండి



మాట్లాడుతున్న సంఘం నాయకులు

పాలకుర్తి: పెద్దపల్లి జిల్లా కేంద్రంలో 23న నిర్వహించే అఖిల భారత యాదవ శతాబ్ది మహాసభను యాదవ కులబాంధవులు విజయవంతం చేయాలని యాదవసంఘం మండల నాయకులు పిలుపునిచ్చారు. బసంత్‌నగర్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడరు. అఖిల భారత యాదవ మహాసభ ఆవిర్భవించి 100 ఏళ్లు పూర్తయిన సందర్భంగా శతాబ్ది ఉత్సవాలను ప్రతి జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. దీనిలో భాగంగా జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్‌లో బుధవారం ఉదయం 10గంటలకు ప్రారంభమయ్యే సభకు పాలకుర్తి మండల పరిధిలోని యాదవులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సంఘం జిల్లా నాయకుడు పర్శవేని శ్రీనివాస్‌యాదవ్, మండల అధ్యక్షుడు నర్సయ్యయాదవ్, గొర్ల కాపరుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు అంజయ్య, కేశోరాం పర్మినెంట్ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి మహేశ్, సతీశ్, సంజీవ్, లక్ష్మయ్య, శ్రీశైలం, తిరుపతి పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న జెడ్పీటీసీ



బాధితుడిని ఆసుపత్రికి తరలిస్తున్న సంధ్యారాణి

యైటింక్లయిన్‌కాలనీ: రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తిని బీఆర్‌ఎస్ నాయకురాలు, జెడ్పీటీసీ కందుల సంధ్యారాణి స్వయంగా తన కారులో ఆసుపత్రికి తరలించి మానవత్వాన్ని చాటుకున్నారు. రామగుండం కార్పొరేషన్ పోతన కాలనీ వద్ద ఆదివారం రెండు బైక్‌లు ఢీకొనడంతో తలకు గాయమై తీవ్ర రక్తస్రావంతో రోడ్డు మీద పడి ఉన్న వ్యక్తిని అటువైపుగా వెళ్తున్న కందుల సంధ్యారాణి గమనించి తన కారులో స్వయంగా సింగరేణి ఆసుత్రికి తరలించారు. దగ్గరుండి చికిత్స చేయించారు. బాధితుడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఈ మేరకు సంధ్యారాణిని పలువురు అభినందించారు. కాగా బాధితుడు కుమారస్వామి సింగరేణి సీహెచ్‌పీలో ఉద్యోగం చేస్తున్నట్లు సమాచారం. గోదావరిఖని టూటౌన్ పోలీసులకు ఘటనపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.